



పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 24వ డివిజన్ కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతంలో పర్యటించారు. డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులను ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషనర్ శాశ్వత పరిష్కారం అందించమని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్కును తనిఖీ చేసి క్రీడా పరికరాలు, ఆట వస్తువులు, మౌలిక సదుపాయాలను మెరుగుపరచమని అధికారులను సూచించారు. అవసరమైన ప్రాంతాలలో రోడ్లు, డ్రైను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలను రూపొందించాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.అరవ శ్రీనివాసులు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ శేషగిరిరావు, ఏ.ఈ అర్చిత, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి ఉన్నారు.



'సోమశిల' ఆప్రాన్ పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం..!

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ , చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నేత...అభివృద్ధి ప్రధాత...మాట చెబితే తిరుగే లేదు...అని ఆయనకు పేరుంది... స్వయంగా ముఖ్యమంత్రి ఒక మాట చెబితే అది శాసనంలాగా పనిచేస్తుంది....నిండు సభలో, వేలాది మంది ప్రజల సమక్షంలో ఆయన ఇచ్చిన మాటకు దిక్కులేకుండా పోయింది...సోమశిల ప్రాజెక్టు ఆప్రాన్ నిర్మాణానికి నిధులు ఇస్తానని, ఒక్క నెలలో పనులు పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చి ఇప్పటికి సరిగా ఒక సంవత్సరం 22 రోజులు అయింది....ముఖ్యమంత్రి మాటకే విలువ లేకపోతే మంత్రులు, ఎంఎల్ఎలు, అధికారుల పరిస్థితి ఏమిటనే ప్రశ్న ప్రజల్లో, జిల్లా రైతాంగంలో ఉంది.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా వచ్చి పరిశీలించి హామీ ఇచ్చినా ఇప్పటికీ పనులు ఒక్క అడుగు ముందుకు పడలేదు. సోమశిల ప్రాజెక్టులో ఆప్రాన్ బాగా దెబ్బతింది.. ఇప్పటికే కేంద్ర నిపుణుల కమిటీ ప్రాజెక్టును సందర్శించి పలు సూచనలు చేసింది. అది గత ప్రభుత్వం బుట్టదాఖలు చేశారు. ప్రాజెక్టు కాస్ట్ రూ.98 కోట్లు విలువైవ పనులు కొంత చేసి పక్కన పెట్టేశారు.

- ◆13 నెలలుగా అతిగతిలేదు..
- ◆రూ.13 కోట్ల బిల్లులు పెండింగ్
- ◆రూ.65 కోట్ల పనులకు ముందుకు పడని అడుగు
- ◆జిల్లా రైతాంగంలో తీవ్ర ఆందోళన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లాకు సోమశిల, కండలేరు ప్రాజెక్టులు వరం. జిల్లా రైతాంతం సాగునీటి , ప్రజల తాగునీటి సమస్యలు తీరుతున్నాయి. ప్రస్తుతం సోమశిల 78 టిఎంసిల సామర్ధ్యంతో ఉంది. కండలేరులో 68 టిఎంసిలు. ప్రతేడాది సెప్టెంబర్, అక్టోబర్‌లలో భారీ వర్షాలు, వరదలు వస్తాయి. సోమశిలకు 12 గేట్లు ఉన్నాయి భారీగా వర్షాలు వచ్చినప్పుడు అన్ని గేట్లు తీసి పెన్నాకు నీరు విడుదల చేస్తున్నారు.. 2022లో ఏకంగా ఐదు లక్షల క్యూసెక్కులు నీరు సోమశిల నుండి కిందకు విడుదల చేశారు. ఈ సమయంలో ప్రాజెక్టుకు ముందుబాగంలో ఆప్రాన్ పూర్తిగా దెబ్బతింది. పెన్నా పరివాహక ప్రాంతాల్లో వరద నీరు వచ్చి భారీగా నష్టపోయారు. అటు తరువాత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆప్రాన్ నిర్మాణానికి రూ.98 కోట్లతో టెండర్లు పిలిచారు. సాయి కృష్ణా కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్లు సుమారు రూ. 22 కోట్లు విలువైన పనులు చేశారు. ప్రాజెక్టు ముందు బాగాన సిమెంట్, కమ్మితో కొంత పనులు చేశారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కాంట్రాక్టరు పనులు సగంలోనే నిలిపేసి వెళ్లిపోయారు. ప్రాజెక్టు బలంగా ఉండాలంటే కీలకమై నది ఆప్రాన్ , డ్యామ్ ముందుబాగాన బలంగా నిర్మాణం చేస్తారు. ఇనుము, కాంక్రీట్ తో నిర్మాణం చేస్తారు. గేట్లు ద్వార నీరు కిందకు వదిలినప్పుడు ఇసుక, మట్టి కొట్టుకుపోకుండా ఆప్రాన్ నిర్మాణం నిలుపుదల చేస్తుంది. ఇదే ఇప్పుడు ప్రమాదంగా మారింది. దీనిని పూర్తిగా నిర్మాణం చేయకపోతే ప్రాజెక్టు ఉనికే ప్రమాదం. గతేడాది జూలై 13న రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల, కండలేరు ప్రాజెక్టులకు సందర్శించారు. ప్రమాదాన్ని గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుకోసం అవసరమైన నిధులు సిఎంతో మాట్లాడి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆప్రాన్ నిర్మాణానికి రూ.80 కోట్లు అవసరం ఉంటుందన్నారు.కండలేరు ప్రాజెక్టులు బలహీనంగా ఉండడంతో వాటి నిర్మాణానికి రూ.16 కోట్లు, సోమశిల గేట్లు మరమ్మతులకు రూ.2.5 కోట్లు అవసరమని చెప్పారు.



ముఖ్యమంత్రి అయ్యాక గతేడాది ఆగస్టు 18న సోమశిల గ్రామంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమానికి హాజర య్యారు. అప్పట్లో అధికారులు ఇచ్చిన నివేదిక చూసిన ఆయన సోమశిల ఆప్రాన్ పనులకు అవసరమైన నిధులు ఇచ్చి, పనులు పూర్తి, చేస్తామని రైతులు ఎవరూ ఆధైర్య పడవద్దని హామీ ఇచ్చారు. స్వయంగా ముఖ్యమంత్రి మాట ఇవ్వడంతో సోమశిల ప్రాంత రైతులు సంబరపడిపోయారు.. ముఖ్యమంత్రి మాట ఇచ్చి ఇప్పటికి 13 నెలలు కావస్తుంది. ఒక్క అడుగు ముం దుకు పడలేదు. సోమశిల ప్రాజెక్టుకు 12 గేట్లు ఉన్నాయి. వీటికి నిత్యం గ్రీస్ పూయడంతోపాటు, మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్లపాటు ఒక్క రూపాయి గేట్లు మరమ్మతుల కోసం ఇవ్వలేదని

ముఖ్యమంత్రి మాటకు దిక్కులేదు..!

వైసిపి ప్రభు త్వం అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, ప్రాజెక్టులు పట్టించు కోలేదని కూటమి ప్రభుత్వం విమర్శలు చేస్తుంది. చంద్రబాబు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అనేక చోట్ల గేట్లు తుప్పుపట్టిపోవడం, ఇసుప వైర్లు దెబ్బతిన్నాయి. నిత్యం గ్రీస్ వినియోగించి గేట్లు తీయాలి. అనేక రోజులుగా ఆ పని చేయలేదు. . దీంతో ప్రాజెక్టులోని అనేక గేట్లు రోప్స్‌కు తుప్పు పట్టింది. వెంటనే మరమ్మతులు చేసి, ఆప్రాన్ నిర్మాణంతోపాటు, గేట్లు, రోప్స్ మరమ్మతులు చేయాల్సి ఉంది. లేదంటే పెను ప్రమాదమేనని అధికారులు హెచ్చరించారు. గతంలో . తుంగభద్రా ప్రాజెక్టు గేటు తెగిపోయింది. సోమశిల ప్రాజెక్టు పరిస్థితి చూస్తే రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రి మాటకే విలువ లేకపోతే ఎవరికి చెప్పుకోవాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశాలున్నాయి. పరిస్థితి ఇలానే ఉంటే ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉంది.

ఇది ప్రస్తుత పరిస్థితి...!

ఇరిగేషన్ అధికారుల సమాచారం మేరకు ఆప్రాన్ నిర్మాణానికి సంబందించి రూ.98 కోట్లు . ఇందులో సాయి కృష్ణా కన్‌స్ట్రక్షన్ ఇప్పటి వరకు రూ.35 కోట్లు పనులు చేసినట్లు, అందులో రూ.21 కోట్ల బిల్లులు చెల్లించినట్లు చెబుతున్నారు. ఆ కంపెనీకి రూ.13 కోట్ల బిల్లులు పెండింగ్ ఉంది. బిల్లులు చెల్లిసే ఆ పనులు తామే పూర్తి చేస్తామని కంపెనీ చెబుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదు. రూ.65 కోట్లు మంజూరుచేస్తే ఆప్రాన్ నిర్మాణం పూర్తి అవుతోందని తెలుస్తోంది. గేట్లు మరమ్మతులు, కోసం రూ.5.25 కోట్లకు టెండర్లు పిలిచారు. బిల్లులు రాకపోతుండడంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఏం జరుగుతుందో చూడాలి.

మధ్యాహ్నభోజన పథకానికి

బడ్జెట్ కేటాయింపులు పెంచాలి

మధ్యాహ్నభోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా మహాసభ డిమాండ్



మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శికె అజయ్‌కుమార్, నూతన కమిటీ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

మధ్యాహ్నభోజన పథకం అమలు చేసేందుకు అవసరమైన మేరకు బడ్జెట్ కేటాయింపును కూటమి ప్రభుత్వం పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో మధ్యాహ్నభోజన కార్మికుల యూనియన్ 6వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలకు హాజరైన నాయకులు మాట్లాడుతూ భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద చర్చించి పలు తీర్మానాలు చేశారు. ప్రభుత్వం భోజన కార్మికుల పథకం అమలు చేస్తుందే కాని ఆ పథకాన్ని సక్రమంగా పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు అవసరమైన మేరకు నిధులు కేటాయింపు, బడ్జెట్ ప్రవేశపెట్టే ఆలోచన చేయలేదన్నారు. ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు నెలల జీతాలు అందజేయడం, బిల్లులు ఇవ్వడం కానీ చేయడంలో ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.కార్మికులకు ఎటువంటి సెలవులు లేకుండా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం పదివేల రూపాయలు ఇవ్వాలని, మెనూ బిల్లు 20 రూపాయలకు పెంచాలని, ప్రతి నెల 5వ తేదీ వేతనాలు బిల్లులు చెల్లించాలని, మహాసభలో నాయకులు డిమాండ్ చేశారు. అక్షయ పాత్ర ఇస్కాన్ భోజనం పెడుతున్న కార్మికులకు కోడిగుడ్లు ఉడికించిన దానికి రాగిజావ చేసిన దానికి నెలకు ఒక గ్యాస్ సిలిండర్ ఇచ్చి గ్యాస్ స్టవ్ ఇవ్వాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం నూతన కమిటీని ఎన్నిక చేశారు. కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా టీ రేవతి, ఎస్.కె రెహనా బేగంతో,పాటు 18 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈనెల 13 ,14 తేదీలలో అనంతపురంలో జరిగే రాష్ట్ర మహాసభలకు జిల్లా నుండి ప్రతినిధులు హాజరు కావాలని రాష్ట్ర మహాసభ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శ్రామిక మహిళ షాహినా బేగం సిఐటియు నాయకులు ఎం. రాజా పి సినమ్మ రాఘవయ్య రాములమ్మ నిర్మలమ్మ శేషయ్య ఉన్నారు.

తోటపల్లిగూడూరు :మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షురాలుగా తమ్మిరెడ్డి రేవతిని ఎన్నుకున్నారు. బుధవారం ఎపి మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా 6 వ మహాసభ నెల్లూరులో జరిగింది. ఈ మహాసభలలో తోటపల్లి గూడూరు మండలానికి చెందిన తమ్మిరెడ్డి రేవతిని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు తోటపల్లి మండల కార్యదర్శి ఎం రాజా తదితరులు అభినందనలు తెలిపారు.

'ఏచూరి'కి ఘన నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ కందుకూరు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం జరిగింది. సిపిఎం నాయకులు దాసరి రామ్మూర్తి ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి సభకు అధ్యక్షత వహించారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మున్వర్ సుల్తానా మాట్లాడుతూ సీతారాం ఏచూరికి నివాళులు అర్పించటం అంటే వారి ఆశయాలను ముందుకు తీసుకొని పోవాలని పార్టీని, కార్మికులు, కర్షకులు ,పేదల వద్ద నిర్మించాలని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ ఏ గౌస్ ,ఎస్ కే మల్లికా, ఎం పద్మ ,టి వెంకట్రావు, డి ఎం రాయుడు, ఎం ప్రసాద్ పాల్గొన్నారు.



కందుకూరు నియోజకవర్గాన్ని 'ప్రకాశం'లో కలపాలి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలని 139 బిసి కులాల జెఎసి రాష్ట్ర ఛైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కొత్త జిల్లాల ఏర్పాటు చేయడంలో కందుకూరును నెల్లూరు జిల్లాలో కలిపి నియోజకవర్గ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకాశం జిల్లాలో కలుపుతానని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రకటించారని గుర్తు చేశారు. తక్షణమే కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపేందుకు చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు

లారీ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు దగ్గర ఉప్పుటేరు సమీపంలో లారీ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు కథనం ప్రకారం ఎలా ఉన్నాయి. కావలి మండలం తుమ్మల పెంట దగ్గర పల్లి పాలేనికి చెందిన మహిళ వరి పొట్టు లోడ్ చేసేందుకు ట్రాక్టర్లో బయలుదేరి గుడ్లూరు మీదుగా మాచవరం వెళ్తోంది. ఉప్పుటేరు దగ్గర కర్ర లోడుతో కందుకూరు వెళుతున్న లారీ ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ బాడీలో వెనక వైపు కూర్చున్న మంగమ్మ (45) ట్రాక్టర్ నుంచి నుంచి కింద పడి అక్కడికక్కడే మతి చెందింది. పోలీసులు ని ప్రమాదానికి కారణమైన కర్రలోడు లారీని సీజ్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలను పూర్తిగా చెల్లించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారంఆయన ఇక్కడ మాట్లాడారు. ఏళ్లపాటు సేవలందిస్తున్న స్టేడియంలోని 23 మంది కి అరకొర జీతాలతో సరిపెట్టడం స్యాప్ కు తగదని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడు నరేష్ కోరారు. రూరల్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, అడ్వకేట్ సుధాకర్, వాలీబాల్ క్రీడాకారులు ఎలీషా, గౌరవ్ ఉన్నారు.

మొగిలిచర్లలో వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి - లింగసముద్రం : మంచం మీద పడుకొని నిద్రపోతున్న వ్యక్తిని అత్యంత దారుణంగా కొట్టి చంపిన సంఘటన మొగిలిచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో మంగళవారం రాత్రి ఆవుల శ్రీను(48) అనే వ్యక్తి అన్నం తిన్న తర్వాత ఆయన ఇంట్లో బయట మంచం మీద పడుకొని రోజుకు లాగే నిద్రిస్తున్నాడు. నిద్రపోతున్న సమయంలోనే దుండగులు ఆయన్ను కొట్టి చంపారు. నాలుగేళ్లకిందట భార్య చనిపోయింది,ఇద్దరు కూతుళ్లకు వివాహాలు కావడంతో శ్రీను ఒంటరిగా జీవిస్తున్నాడని స్థానికులు తెలిపారు. మంగళవారం రాత్రి 10 గంటలకు పడుకున్న శ్రీను తెల్లారేసరికి మంచంపై పడుకున్న స్థితిలోనే దారుణ హత్యకు గురవడాన్ని బంధువులు గుర్తించారు. శ్రీను తలపై బలమైన గాయాలు, రక్తపు మరకలు ఉన్నాయి. దీంతో వెంటనే బంధు వులు లింగసముద్రం ఎస్ఐ నారాయణకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ సమా చారాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు.



హత్యకు గురైన శ్రీను

కందుకూరు డిఎస్‌పి సుబ్రహ్మణ్యం, గుడ్లూరు సిఐ మంగారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆస్తి తగాదాలుగాని, ఇతర తగాదాలు ఏమైనా ఉన్నాయా అని విచారించారు. అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ కర్రతో కానీ లేక బలమైన ఆయుధంతో కానీ కొట్టి చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. హంతకులను గుర్తించడం కోసం లింగసముద్రం, వలేటివారిపాలెం ఎస్ఐల ఆధ్వర్యంలో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మృతుడికి ఎలాంటి ఆస్తి తగాదాలు లేవని స్థానికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో పోలీస్ విచారణ చేస్తున్నారు. నెల్లూరు నుంచి క్లూస్ టీం,డాగ్స్ స్క్వాడ్‌ను పిలిపించి పరిసరాలను పరిశీలించారు.మతదేహాన్ని పోస్టుమార్టం కోసం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటులో

పర్యావరణ మదింపు తప్పనిసరి..!



బిపిసిఎల్ కర్మాగారం

- ❍విధి విధానాల రూపకల్పన బాధ్యత 'బిపిసిఎల్'కు
- ❍అంచనా వ్యయం రూ. లక్షా 3 వేల కోట్లు
- ❍ఉద్యోగ కల్పన 7,150

ప్రజాశక్తి-కందుకూరు

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ గుడ్లూరు మండలంలోని చేవూరులో ఏర్పాటు చేయనున్న చమురు శుద్ధి కర్మగారానికి విధి విధానాల రూపకల్పన పత్రం తయారీకి కేంద్ర ప్రభుత్వం అను మతించింది. కేంద్ర అటవీ పర్యావరణ వాతావరణ శాఖలకు చెందిన నిపుణుల మదింపు కమిటీ ఈ మేరకు బిపిసిఎల్‌కు మంజూరు చేసింది. చమురు శుద్ధి కర్మాగారం తో పాటు పెట్రో కెమికల్ కాంప్లెక్స్ నిర్మాణ లక్ష్యాలు, పరిమితుల వాతావరణ సమతుల్యతకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను విధి విధానాల పత్రంలో పొందుపరుస్తారు. చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు ముందుగా పర్యావరణ మదింపును అంచనా వేయడానికి బహిరంగ సభలు, సమావేశాలు నిబంధనల మేరకు తప్పనిసరిగా నిర్వహించాలని నిపుణుల మదింపు కమిటీ నిర్దేశించింది. పర్యావరణ పరిరక్షణకు చమురు శుద్ధికర్మాగారం ఆవరణలోనే 700కు పైగా హెక్టార్లలో గ్రీన్ బెల్టు నిర్మించాలని ఆదేశించారు. చేవూరు పరిసర ప్రాంతాల్లో 210 హెక్టార్ల లో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ నిర్మిస్తారు. ఈ విస్తీర్ణంలో 33.3 శాతం భూమిలో మొక్కలు పెంపకంతో కూడిన గ్రీన్ బెల్ట్ ఏర్పాటు తప్పనిసరి. కర్మాగార అంచనాలను భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఒక లక్ష3 వేల కోట్ల రూపాయలకు పెంచింది. గతంలో ఈ అంచనా సుమారు రూ. 96 వేల కోట్లు మాత్రమే. ఈ కర్మాగారం వ్యవస్థాపన ద్వారా 7,150 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ నివేదించింది. కర్మాగార నిర్మాణ సమయంలో 3400 మందికి ఆ తర్వాత 3 750 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. అయితే వీటిలో 70 శాతం ఉద్యోగాలు తాత్కాలిక మైనవే నిర్మాణ సమయంలో లభించే 3400 ఉద్యోగాల లోకేవలం 400 మాత్రమే శాశ్వత ఉద్యోగలుగా కర్మాగారం42 నెలల కాలంలో పూర్తి చేస్తామని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ పేర్కొంది ఈ కర్మాగారం వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 9 మిలియన్ల టన్నులు..

ప్రజాభిప్రాయ సేకరణ రసాభాస



ప్రజాభిప్రాయ సేకరణ సభలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ అనూష

ప్రజాశక్తి - సైదాపురం

మండలంలోని ఊటుకూరు రెవెన్యూ పరిధిలో వెంకట కష్ణ మైనింగ్ కంపెనీకి సంబంధించి పర్యావరణ, ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఆర్‌డిఒ అనూష తహశీల్దార్ సుభద్ర,కాలుష్య నియంత్రణ మండలి అధికారి అశోక్ కుమార్‌లతో కలిసి ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ అనూష మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలతో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు. మైనింగ్‌కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే అర్జీ రూపంలో తెలియజేయాలని సూచించారు. గ్రామస్తులు స్పందిస్తూ స్థానికులకు తెలియకుండా ప్రజాభిప్రాయ సేకరణ జరపడం ఏమిటని ప్రశ్నించారు. సదరు సర్వేనెంబర్ కు సంబంధించిన భూమిలో వర్షాధార పంటలు వేసుకుని జీవనం సాగిస్తున్నామని, మైనింగ్‌కు కట్టబెట్టేందుకు తమపై తప్పుడు కేసులు బనాయించి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తమకు తెలియకుండా ప్రజాభిప్రాయ సేకరణ ఎలా చేస్తారని నిలదీశారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఉన్నత అధికారులకు సమస్యను వివరిస్తామని, ఆర్డిఓఒ తెలిపారు. స్థానిక ప్రజలు లేకుండానే ఏకపక్షంగా ప్రజాభిప్రాయ సేకరణ తూతూ మంత్రంగా ముగించడం వెనుక పరిశ్రమకు లబ్ధి చేకూర్చడం తప్ప స్థానిక ప్రజలుకు జరిగే మేలు ఏమి ఉండదని స్థానికులు వాపోతున్నారు.

24.476 హెక్టార్ల పరిధిలో..

ఊటుకూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 359-1లో ఓపెన్ కాస్ట్ పద్ధతిలో మైనింగ్ చేపట్టనున్నారు. 24.476హెక్టార్లలో మైకా, క్వార్ట్జ్ ఫెల్డ్ స్పార్ మైనింగ్ 65,142 టన్నులు సాలినీ ఏడాది టన్నోవర్‌గా ఉంది.

సాగు భూములు మైనింగ్‌కు కట్టబెట్టొద్దు..

సర్వేపల్లి పెంచలయ్య, , ఊటుకూరు సర్పంచ్



ఊటుకూరులో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణపై తమకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని,ఊర్లో దండోరా కూడా వేయించలేదని ఆ గ్రామ సర్పంచ్ సర్వేపల్లి పెంచలయ్య తెలిపారు. ఇతర గ్రామస్తులను తీసుకొచ్చి ప్రజాప్రాభియసేకరణ జరపగడం తగదన్నారు సాగులో ఉన్న భూములను ఉన్నపలంగా మైనింగ్ కి కట్టబెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు.

ఎంఎల్ఎ చొరవ చూపాలి

పి సురేష్, ఊటుకూరు



వెంకటకష్ణ మైనింగ్‌కు సంబంధించి లీజు గడువు ముగియడంతో గ్రామానికి చెందిన దళితులు, గిరిజనులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని వర్షాధార పంటలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. మైనింగ్ కట్టబెట్టేందుకు తమపై కేసులు బనాయించి తమను ఇబ్బందులకు గురి చేయడంతో కలెక్టర్‌ఖు ఫిర్యాదు చేశాము. ఉన్నఫలంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం దారుణం. స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకష్ణ చొరవ చూపాలి


టిడిపి నాయకులు రమణయ్య మృతి

నివాళులర్పించిన నాయకులు

ప్రజాశక్తి - కందుకూరు : కందుకూరు 30 వ వార్డు సాయినగర్ కు చెందిన టిడిపి సీనియర్ నాయకులు కొమరా రమణయ్య (60) మంగళవారం అనారోగ్యంతో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మతి చెందారు. రమణయ్య టిడిపి ఆవిర్భావం నుండి క్రియాశీల కార్యకర్తగా పార్టీలో చురుకుగా పని చేస్తూ వచ్చారు. రమణయ్య భార్య వరలక్ష్మి ఏడాది క్రితమే మతి చెందారు. మళ్లీ ఏడాది ముగియగానే కుటుంబ పెద్ద రమణయ్య కూడా మతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రమణయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. రమణయ్య మతి సమాచారం అందుకున్న పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు వడ్లమూడి సురేష్, చిలకపాటి మధుబాబు, మేడా మల్లికార్జున, ఉన్నం వీరాస్వామి, మర్రిపూడి ప్రసాద్, కంద్రా మాలకొండయ్య, ముచ్చు వేణు, విన్నకోట పూర్ణచంద్రరావు, మాజీ సర్పంచ్ పరుచూరి మాలకొండయ్య, తదితర నాయకులు కందుకూరు పరిసర ప్రాంతాల నుంచి కందుకూరు సాయినగర్ లోని నివాసానికి భారీగా విచ్చేసి రమణయ్యకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు రమణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.



రమణయ్య భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వరు,దామా మలేశ్వరరావు



రమణయ్య (ఫైల్)

'లోక్ అదాలత్'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నులు, తాగునీటి కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, ట్రేడ్ లైసెన్సు పన్నుల బకాయిదారులు, అనధికార నిర్మాణాలు లేదా అనుమతులను అతిక్రమించి చేపట్టిన నిర్మాణ యజమానులుపై క్రిమినల్ చర్యలకు న్యాయస్థానాల ద్వారా దాఖలు చేసిన కేసులను మాఫీ చేసుకునేందుకు కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు.నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిషనర్ మాట్లాడారు. ఈనెల 13 వ తేదీన శనివారం నిర్వహించనున్న నేషనల్ లోక్ అదాలత్ కు హాజరై బకాయల మొత్తాలను చెల్లించి కేసులను మాఫీ చేయించుకోవాలని కమిషనర్ సూచించారు.

'అపోలో' ఆస్పత్రిలో

గుండె వ్యాధులకు స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఈనెల 29న జరిగే పపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకోని అపోలో ఆస్పత్రిలో కేవలం రూ.3500/ - లకే గుండె సంభందిత జబ్బుల స్క్రీనింగ్ పరీక్షలను చేస్తున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ తెలిపారు. బుధవారం నగరంలోని అపోలో ఆస్పత్రిలో సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డి, కార్డియాలజిస్టులు డాక్టర్ షర్మిలి నౌషీన్, డాక్టర్ నాగభూషణ్ తో కలిసి డాక్టర్ శ్రీరామ్ సతీష్ మీడియా సమావేశం నిర్వహించారువైద్యులు మాట్లాడుతూ దేశంలో గుండె జబ్బులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, తక్కువ ఫీజులతోనే అపోలో సంస్థ వైద్య సేవలు అందిస్తుందన్నారు. సామాజిక బాధ్యతగా భావించి అపోలో సంస్థ ఈ కార్యచరణతో ముందుకెళుతుందన్నారు. అక్టోబర్ 31వ తేదీ వరకూ ఈ స్క్రీనింగ్ ప్యాకేజ్ అందుబాటులో ఉంటుందన్నారు. హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు, కార్డియాలజీ విభాగం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'అన్నదాత పోరు' విజయవంతం : కాకాణి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : ఈ నెల 9న జరిగిన అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైతులు, ప్రజలు, వైఎస్సార్సీపీ కార్యకర్తలకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో అన్నదాత పోరు సక్సెస్ మీట్ కాకాని గోవర్ధన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కందుకూరు తో సహా అన్ని నియోజకవర్గాల్లో విజయవంతమైందన్నారు. చంద్రబాబు తెచ్చిన లక్షల టన్నులు యూరియా ఏమైందో ప్రజలకు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరుగ మురళీధర్, మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు నల్లపురెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు



'స్పోర్ట్స్ మీట్' అభినందనీయం

నెల్లూరు కార్పొరేషన్ :ద కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఆర్కిటెక్ట్స్ ఎల్.బి.ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎసి సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీలకు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ సభ్యులతో కమిషనర్ కలిసి క్రికెట్ ఆడి వారందరిని ఉత్సాహపరిచారు. అసోసియేషన్ సభ్యులంతా స్పోర్ట్స్ మీట్ నిర్వహించుకుని క్రీడా స్ఫూర్తిని చాటడం ఆదర్శనీయమని కమిషనర్ తెలిపారు. రామలిం గాపురం అండర్ బ్రిడ్జి ప్రాంతంలో జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించారు.

రహదారిపై నిలిచిన వర్షపు నీరు..

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులో బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో కురిసిన కొద్దిపాటి వర్షానికి గుడ్లూరు - కందుకూరు ఆర్ అండ్ బి రహదారి ఎంఇఒ ఓ కార్యాలయం భారీగా వర్షపునీరు చేరింది. దీంతో పాదచారలు, ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడ్డారు. సైడ్ కాలవల్లో పూడికి తీసి వర్షపు నీరు పోయే విధంగా పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నేపాల్ దేశంలో జిల్లావాసులు ఉంటే సమాచారం ఇవ్వాలి

ప్రజాశక్తి-నెల్లూరు :నేపాల్ దేశం నెలకొన్న అల్లర్లు నేపథ్యంలో తెలుగువారిని యుద్ధ ప్రాతిపదికన సురక్షితంగా వెనక్కి తీసుకరావడమే లక్ష్యంగా ప్రభుత్వం వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతుందని కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి ప్రత్యేక విమానాల ద్వారా రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నేపథ్యంలో జిల్లావాసులు ఎవరైనా నేపాల్‌లో ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

శోభాయమానంగా దేవస్థానం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలంలోని కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం శోభాయమానంగా విరాజిల్లబోతుందని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి సుమారు 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు, నాలుగు దిక్కుల గాలి గోపురాలు, అత్యంత వైభవంగా స్వామివారి స్నానం చేసే పుష్కరిణి సుమారు 5,000 మంది ఇలింకించేలా కళ్యాణమండపం, కొన్ని చిన్న కళ్యాణ మండపాలు, సెంట్రల్ ఏసీ తో కూడిన పెద్ద కళ్యాణ మండపం భక్తులు ఉండేందుకు సుమారు 100 రూములు పైన తులసి వనం దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. టీటీడీ వారి ఆశీస్సులతో వేద పాఠశాల గుడికి పెద్ద రోడ్డులో ట్రైన్ ట్రాక్ వద్ద అండర్ పాస్, భక్తులు వచ్చి విశ్రాంతి తీసుకునేందుకు కొన్ని పార్కులు అనునిత్యం ఆ ప్రాంతమంతా కూడా ఆధ్యాత్మిక శోభను సంతరించుకునే విధంగా గోవింద నామ స్మరణలతో దద్దరిల్లేలా భక్తుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

జాబ్ మేళాకు 52 మంది విద్యార్థులు హాజరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ బిఎస్ఆర్ ఐటిఐ కళాశాలలో బుధవారం సంగం గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపల్ మురళి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి ఎస్ ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ గా బాధ్యతగా వ్యవహరించారు. జాబ్ మేళాకు 52 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మురళి మాట్లాడుతూ వివిధ సంస్థలు గ్రీన్ టెక్, బ్లూ స్టార్, టీవీఎస్ గ్రూప్, ఎలక్ట్రో స్టీల్, గోల్డ్ ఫీడ్స్, యమహా, మారుతి సుజుకి, కిసాన్ గ్రూప్, డ్రోన్ టెక్నాలజీ, ఈటెక్ సంస్థలు, శ్రీ సిటీ, బెంగళూరు, హైదరాబాద్ నుండి పలు సంస్థలు పాల్గొన్నాయి. జాబ్ మేళా లో పాల్గొన్నారు ఈ జాబ్ మేళాకు ఐటిఐ, డిప్లమా, విద్యార్థులతోపాటు డిగ్రీ పాస్, ఎంబీఏ చదివిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళా ఎంపికైన లిస్ట్ రెండు రోజుల్లో పై సమస్యలు విద్యార్థులకు తెలియపరుస్తామని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. కార్యక్రమంలో ఐటిఐ సిబ్బంది . నాప సుధీర్, కృష్ణయ్య, బాదుల్లా , సుస్మిన్, శోభ పలువురు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు రావలసిన డిఏ బకాయిలు విడుదల చేయాలని ఐ.ఆర్. ను ప్రకటించాలని బి టి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం, ఆత్మకూరు, కరటం పాడు, మహిమలూరు క్లస్టర్ పరిధి లోని పాఠ శాలల్లో ఈరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు



పరిష్కరించడంలో ప్రభుత్వం ఉదాసీనంగా ఉన్నదని, తక్షణమే రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని,ఆన్లైన్ యాపుల భారాన్ని ఉపాధ్యాయులపై అధికంగా ఉందని వాటిని తగ్గించి పాఠాలు చెప్పడానికే ఉపాధ్యాయులను పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి, బిసిలకు ఉరి తాడులా ఉన్నజిఒ 77 లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు శంకరయ్య, రాజశేఖర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

అమర జనసైనికుడికి రూ.5.లక్షలు బీమా మంజూరు

ప్రజాశక్తి-కావలి: కావలి రూరల్ మండలం లోని అన్నగారి పాలెం గ్రామ పంచాయతీలోని లక్ష్మీపురం నివాసి మామిడిశ్రీనివాసులు ఇటీవల కరెంట్ షాకుతో మృతిచెందాడు. ఈ అమర జనసైనికుడు, జనసేనపార్టీ క్రియాశీలక సభ్యుడు. మామిడి శ్రీనివాసులు భార్య మామిడి ప్రసన్నకు ఈ నేపథ్యంలో బుధవారం ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ మంజూరు పత్రాలను నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు నూనె మల్లి కార్జున యాదవ్, నెల్లూరు జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య,లు వారి



నివాసనికివెళ్లి,అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శ్రీనివాసులు మరణించడం చాలా బాధాకరమని, ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ అండగా ఉంటారన్నారు. ఏ కష్టం వచ్చినా స్థానిక నాయకులకు తెలియపరచాలని, ఆ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జమీర్ , వెంకట యాదవ్, పాలడుగు వెంకటేశ్వరరావు, నూనె రిషి , షేక్ జిలాని, మహిళలు షేక్ గౌస్ మున్నీసా బేగం, జ్యోతి పాల్గొన్నారు.

సొసైటీ డైరెక్టర్‌గా 'గని'

ప్రజాశక్తి-వింజమూరు: మండల సొసైటీ డైరెక్టర్ గా గని శ్రీనివా సులు నాయుడు ప్రమాణ స్వీకారం అట్ట హస్తంగా నిర్వహించారు. పంచాయతీ బస్టాండ్ నుండి బాణా సంచాల కాల్చుకుంటూ ర్యాలీగా వచ్చి శ్రీ గాయత్రీ దేవి అయ్యప్ప స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సొసైటీ సీఈఓ మేకల రమణయ్య డైరెక్టర్ గని శ్రీనివాసన్ నాయుడు చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నాయకులు, అభిమానులు అందరూ శాలువలు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఇచ్చిన గురుతుల బాధ్యతను తాము వన్నితేస్తామని పార్టీ అభివృద్ధితోపాటు రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ,, టిడిపి నాయకులు కార్యకర్తలు, పంచాయతీ మెంబర్లు అభిమానులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో కాలేజీ న్యూస్ లెటర్స్ 2కె25 రిలీజ్

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం కాలేజీలో డిపార్ట్మెంట్ వైజ్ న్యూస్ లెటర్స్ 2కె25 రిలీజ్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ న్యూస్ లెటర్స్‌లో 2025 మే ఒకటో తేదీ నుండి 31 ఆగస్ట్ 2025 వరకు కళాశాలలో జరిగినటువంటి అన్ని కార్యక్రమాలు ఇందులో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఫ్యాకల్టీ ప్రోత్సాహాలు అంటే ఈ సమయంలో ఏయే ఫ్యాకల్టీ ఎన్ పీటీఎల్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం, పేపర్ ప్రజెంటేషన్ లలో పార్టిసిపేట్ చేసి ఉత్తమ ప్రతిభ చూపి ప్రశంసా పత్రాలను పొందిన ఫ్యాకల్టీని ఈ న్యూస్ లెటర్స్‌లో ప్రచురించడం జరుగుతుందని, తెలిపారు. విద్యార్థిని ,విద్యార్థులు వివిధ యూనివర్సిటీలలో, వివిధ కళాశాలలో ప్రశంసా పత్రాలను పొందిన వారిని గుర్తించి వారి వారి ప్రశంసా పత్రాలను ఈ న్యూస్ లెటర్స్‌లో పబ్లికేషన్ చేస్తామన్నారు.కార్యక్రమంలో కళాశాల ఏఓ ఆర్వి రమణారెడ్డి, న్యూస్ లెటర్స్ చీఫ్ ఎడిటర్స్ ఇతర కోఆర్డినేటర్స్ తో పాటు అన్ని విభాగాలు అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువులపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు: నేల ఆరోగ్యాన్ని మరింత సారవంతం చేసేందుకు పచ్చిరొట్ట ఎరువులు జీలుగ, జనుము, పిల్లిపెసర, పీఎండీఎస్ కిట్స్ వేసేలా రైతులు తగు చొరవ తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి టి. రజని అన్నారు. కోవూరు మండలం, వేగూరు గ్రామంలో బుధవారం యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరావతి, సీనియర్ టీడీపీ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు శిరీష, మౌనిక, రైతులు ఉన్నారు.

కెవిపిఎస్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: కెవిపిఎస్ యాగ్జిలరీ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశం అనంతరం 9 మందితో సహాయక శాఖను ఏర్పాటు చేశారు. శాఖ కార్యదర్శిగా ఆత్మకూరు. మహేష్, సభ్యులుగా దేశ య్య, ప్రవీణ్, నాగేష్ కొండ వెంకటేశ్వర్లు, కటారి సుబ్బారావు, గడ్డం నాగేంద్ర షేక్ రసూల్, నగేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు, కె.డేవిడ్ రాజు, జి.పెంచలయ్య, ఏ.నాగేంద్ర, ముత్యాల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతో కూడిన విద్యను అందించాలి

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించినప్పుడే కేంద్రాలు మరింత అభివృద్ధిలోకి వస్తాయని, ప్రాజెక్టు సీడీపీఓ శారద అన్నారు. మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెలా 10వ తేదీ లోగా చిన్నారుల బరువు ఎత్తు తూచి ఆన్లైన్ యాప్లో నమోదు చేయాలన్నారు. పిల్లల సంఖ్యను మరింత పెంచేలా అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు ఇచ్చారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఏపి రైతు సంఘం మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్

ప్రజాశక్తి కోవూరు

రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని రైతు సంఘం జిల్లా మాజీ కార్యదర్శి రాజగోపాల్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు అన్నారు. బుధవారం కోవూరులోని సిపిఎం కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మండల మహాసభ జరిగింది. ఈకార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ "1979లో పెద్ద తుపాను వచ్చినప్పుడు వేలాది మంది రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారన్నారు. ఆ సమయంలో రైతు సంఘం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి, రైతులకు పరిహారం వచ్చే వరకు పోరాటం కొనసాగించిందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బలంగా డిమాండ్ చేసి సాధించగలిగామన్నారు. రైతు సంఘం పోరాటాల వలన రైతులకు గౌరవం, హక్కులు దక్కాయి" అని గుర్తు చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎస్‌కె బాబు, అధ్యక్షుడిగా ఎస్‌కె చాన్‌బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో పది మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. మహాసభలో పాటూరు సురేష్, చాంద్ బాషా, శేషయ్య, బాబు, ఫాతిమా, పెరుమాళ్ల హరి, పార్టీ మండల కార్యదర్శి బుజ్జయ్య, పంతంగి సీనయ్య, శ్రీకాంత్ రెడ్డి, మార్పు రెడ్డి, ఎర్రమేకల రమణారెడ్డి, పులిమి రమణారెడ్డి, వాడకట్టు మల్లయ్య, ఫాతిమా గౌసియా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. రైతు సమస్యలపై నూతన కమిటీ కృషి చేస్తుందని, రైతుల అభ్యున్నతే తమ లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.

పలుచోట్ల ఉపాధ్యాయులకు సన్మానం



దుత్తలూరులో



ఇందుకూరుపేటలో



మర్రిపాడులో

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కఠోరశ్రమ నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులు ముజీర్ అని అని జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆర్కే ఎతిరాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత షేక్ ముజీర్ కు నరసాపురం పాఠశాల సిబ్బంది ఆత్మీయ అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆర్కే ఎతిరాజ్ తో పాటు ఇందుకూరుపేట ఎంఈఓ సునీల్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బందం, శ్రేయోభిలాషులు, పూర్వ విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్ ను ఘనంగా సన్మానించారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ముజీర్‌కు రావడం, అందులోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ద్వారా అవార్డు అందుకోవడం సంతోషకర మన్నారు. కటోర శ్రమ, నిబద్ధత కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులు ముజీర్ అని పేర్కొ న్నారు.కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ అధ్యక్షులు గాదం శ్రీని వాసులు, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ గురు ప్రసాద్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు నాగేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాసులు, సనత్ కుమార్, షాన్ బాషా, రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మీ ప్రసాద్, సివి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలం పడమటి నాయుడు పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని గా పనిచేసి బదిలీపై వెళ్లిన మాగంటి సుబ్బయ్యను పాఠశాల సిబ్బంది, గ్రామ స్తులు, సహచర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఉన్నత వ్యక్తిత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామయ్య, ఉపాధ్యాయులు దొంతురత్నయ్య, నరసా రెడ్డి, కర్యావుల రమణయ్య, విజయభాస్కర్ రెడ్డి, తోక.వెంగయ్య, కొండారెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు

ఇటీవల బదిలీపై వెళ్లిన టీచర్లకు ఘన సన్మానం నిర్వహించారు. స్థానిక దుత్తలూరు జిల్లా పరిషత్ పాఠశాలలో హెడ్‌మాస్టర్ రమణమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గురువులకు పూలదండలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ రమణమ్మ మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు కషి చేసిన మా సహచర ఉపాధ్యాయులు ఎక్కడ ఉన్నా మరింత మంచి సేవలు అందిస్తారని నమ్మకం ఉంది. వారి సేవలను ఎప్పటికీ మరువలేం" అని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని బదిలీపై వెళ్తున్న టీచర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

యూరియా అధికంగా వాడొద్దు

ప్రజాశక్తి-ఉదయగిరి: కొండాయపాలెం, జి. చెరువుపల్లి పంచాయతీ రైతులకు అవసరాలకు అనుగుణంగా యూరియా వాడకంపై మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సబ్ డివిజన్ ఏడిఏ సూచనలతో ప్రతి గ్రామ పంచాయతీలో రైతులకు యూరియా వాడకం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పంటల్లో అవసరానికి మించి యూరియాను వాడితే పంట నష్టం అధిక దిగుబడులు ఆశించినంత రావని అవసరాన్ని బట్టి పంటకు తగ్గట్టుగా యూరియాను విడతలగా వాడాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు

అధిక మోతాదు యూరియా వినియోగం వల్ల పంటకు నష్టం కలుగుతుందని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం పిడతా పోలూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధిక యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనివల్ల జరిగే అనర్థాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి, టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

గాయత్రి నగర్‌లో నేత్రదానం

ప్రజాశక్తి-కావలి: పట్టణం గాయత్రి నగర్‌కు చెందిన కుండా అయ్యల రెడ్డి (75) బుధవారం ఉదయము వారి స్వగృహంలో మృతిచెందారు.వీరి నేత్రాలను ఇండియన్ రెడ్‌క్రాస్.జిల్లాపాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, మహేశ్వర రెడ్డి ప్రేరణతో ఇలింద్ర శ్రీవాణి ప్రోత్సాహంతో కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. కుమార్తె బద్వేలి అజయలక్ష్మి అంగీకా రంతో అయ్యల రెడ్డి కార్నియాలను ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ సునీల్ సేకరించారు. ఇలింద్ర వంశీకృష్ణ నేత్రదానం ప్రశంసాపత్రం అందజేశారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో సం బంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి అన్నారు. మండలంలోని ఇనమడుగు గ్రామంలో జరుగుతోన్న పారిశుధ్య పనులను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా అందజేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా చెత్త నుంచి సంపదగా తయారవుతున్న ఎరువులను రైతులకు అందజేసి పంచాయతీ ఆదాయాన్ని పెంచాలని సూచించారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-ముత్తుకూరు : సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో మండలంలోని దొరువుల పాలెం గ్రామపంచాయతీ మిట్టపాలెం గ్రామానికి చెందిన 22 కుటుంబాలు టిడిపిలో చేరాయి. పంటపాలెం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు మునుకూరు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కుటుంబాలు బుధవారం చేరాయి. మునుకూరు ఆధ్వర్యంలో చేరిన గ్రామస్తులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి టిడిపిలో చేర్చుకున్నారు.రానున్న పంచాయతీ ఎన్నికల్లో సమిష్టిగా పని చేస్తామని చేరిన గ్రామస్తులు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్, హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కావలి: కావలి డివిజన్ లోని కావలి, కోవూరు, వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ల పరిధిలో ఖాళీగా ఉన్న 13 అంగన్వాడీ వర్కర్, 43హెల్పర్.పోస్టులకు బుధవారం కావలిఆర్.డి.ఒ. కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరిగాయి. అంగన్‌వాడీ పోస్టులకు 43 మందికి 39 మంది, హెల్పర్ పోస్టులకు 73 మందికి 43 మంది అర్హతలు కలిగిన అభ్యర్థులు హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలు కావలి ఆర్. డి. ఓ. ఎం. సన్నీ వంశీ కృష్ణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ హేన సుజన, డిప్యూటీ డి.ఎంఅండ్ హెచ్.ఓ.డాక్టర్. బ్రిజిత ల ఆధ్వర్యాన జరిగింది. కార్యక్రమంలో కావలి, వింజమూరు, కోవూరు ప్రాజెక్ట్‌ల సిడిపిఒలు సౌజన్య, పద్మజా కుమారి, టి. శారదలు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

ప్రతిభకు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-కావలి.:

ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన సాహితీ,సాంస్కృతిక,సామా జిక, సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కవితల పోటీ లలో గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తేనె లొలుకు తెలుగు భాష అనే అంశంపై400 మందికవులు వారి కలాలను అంశానికి తగినట్లుగా మాధుర్యాన్ని ఉన్నతంగా అందించారు. అదేవిధంగా తెలుగు భాష ను కాపాడుకుందామంటూ చక్కని సూచనలతోకూడిన సాహిత్య విలువలుతో మంచి అంశంలో పాల్గొన ఏడు గ్రూపుల నుండి వెలువడిన కవితలలో ఒక్కో గ్రూపునకు పది మంది చొప్పున టాప్ 10 ఎంపిక చేయడం కష్టతరమైనప్పటికీ విజేతల ఎంపిక చేయడం జరిగింది. వీటిలో కావలికి చెందిన ప్రముఖ రచయిత కవి సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ చురకశ్రీ భావం, శిల్పం, శైలి, పదాల అమరిక, అక్షర దోషాలు, నిబంధనలు అనుసరించి, ప్రమాణాలకుసరిపోయేట్లుగా రాసిన కవితలను పరిశీలించి అర్హతలు మెండుగా కలిగిన కవిత లను ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా చాలామంది సాహితీ మిత్రులు చురకశ్రీ అభినందనలు తెలియజేశారు.



మృతిచెందిన దృశ్యం

రెండు బైక్‌లు ఢీ యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-కోవూరు: రెండు బైక్‌లు ఢీకొనడంతో యువకుడు దుర్మరణం చెందాడు. ఈసంఘటన కోవూరు సమీపంలోని రామన్నపాలెం గేట్ వద్ద జాతీయ రహదారి పై బుధ వారం చోటు చేసుకుంది. పోలీసుల సమా చారం మేరకు.. కోవూరు వైపు నుంచి రామన్నపాలెం కు బైక్ పై వెళుతూ రోడ్డు దాటుతుండగా నార్తు రాజుపాలెం వైపునుంచి నెల్లూరు వైపు వెళుతున్న బైక్ ఢీ కొంది. ఈ ప్రమాదంలో అస్సాం రాష్ట్రానికి చెందిన ఆర్మన్ దుర్మరణం చెందారు. ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిలో రామన్నపాలెం సచివాలయ మహిళా ఉద్యోగిని కరుణ ఉన్నారు. ఆమెను 108 ద్వారా వైద్యశాలకు తరలించారు. కోవూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న జీపు-వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-సంగం: బైక్‌ను జీపు ఢీకొనడంతో వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈసంఘటన మండలంలోని దువ్వూరు పెట్రోల్ బంక్ సమీపంలో ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు..ఆత్మకూరు వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ వాహనం బుచ్చివైపు నుండి దువ్వూరు వైపు వస్తున్న బైక్ ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న జయరామయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎక్సైజ్ సిఐ వెంకట రమణమ్మ తో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే క్షత గాత్రులను బుచ్చిరెడ్డిపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

సీతారాం ఏచూరికి ఘన నివాళులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

సిపిఎం పూర్వ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు.సిపిఎం కార్యాలయంలో బుధవారం కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం వ్యవ సాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గండవరపు శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున రావు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి మునుస్వామి, రైతు సంఘం మండల అధ్యక్షులు పుత్తేటి మల్లికార్జున, ఆవాజ్ నాయకులు మునీర్ సీతారాం ఏచూరి పార్టీకి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన సిద్ధాంతాలను కొనసాగిస్తామంటూ సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



బాలవికాస్ సంబరాలు

ప్రజాశక్తి- కావలి: శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో బుధవారం సత్యసాయి సేవాసమితి బాలవికాస్ గురువుల ఆధ్వర్యంలో బాలవికాస్ సంబరాలు కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు కాలేజీ యాజమాన్యం సహకరించింది. 100మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

కోవూరులో దోమల బెడద

కోవూరు:: పట్టణంలో దోమలు బెడద ఎక్కువగా ఉంది. సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.